కమ్మర్‌పల్లిలో రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మోర్తాడ్‌లో ..

బోధన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో..

'రుణమాఫీ'పై బీఆర్ఎస్ రణభేరి

ఏర్గట్లలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రెంజల్‌లో..

రైతులందరికీ రుణమాఫీ చేయాలని జిల్లాలో ధర్నాలు, రాస్తారోకోలు

మోర్తాడ్/ఏర్గట్ల/భీమ్‌గల్/నందిపేట్/బోధన్‌రూరల్/ఎడపల్లి/ రెంజల్/ నవీపేట, ఆగస్టు22: రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లాలోని పలు చోట్ల బీఆర్ఎస్ నాయకులు, రైతులు రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, రాష్ట్రనాయకుడు చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ శివలింగుశ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.భీమ్‌గల్ మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాకు వివిధ గ్రామాల నుంచి రైతులు తరలి వచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య, పార్టీ నాయకులు ఆర్మూర్ మహేశ్, చౌట్‌పల్లి రవి, శర్మనాయక్, శివసారి నర్సయ్య, మొయీస్, అబ్దుల్ రజాక్, ఉపాధి నర్సయ్య, రాగి నర్సింహాచారి, ఎస్పీ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏర్గట్లలోని బస్టాండ్ వద్ద పార్టీ నాయకులు, రైతులు ధర్నా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు బర్మ చిన్న నర్సయ్య, పెద్దకాపు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు. నందిపేట్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, వెల్మల్ రాజన్న, ఎర్ర ముత్యం, దేవేందర్, బాలగంగాధర్, సయ్యద్ హుస్సేన్, భరత్, మనోజ్, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గిర్దవర్ గంగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. చౌరస్తాలో ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో నాయకులు ర్యాలీగా బోధన్ ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ధర్నా చేపట్టారు. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రవీందర్‌యాదవ్, ధర్మయ్యగారి సంజీవ్‌కుమార్, ఫ్లోర్ లీడర్ బేంజర్ గంగారాం, నాయకులు లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకట్‌పటేల్, గణేశ్‌పటేల్, దత్తుపటేల్ తదితరులు పాల్గొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు బాబా, పద్మా ముత్తెన్న, వనజా నాగరాజు, శ్రీనివాస్, గంగారాం, నాయకులు పాల్గొన్నారు. నవీపేటలో పార్టీ నాయకులు, రైతులు ధర్నా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌రావు, నాయకులు తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్‌కుమార్, న్యాలకంటి అబ్బన్న, ప్రదీప్‌రావు, సాయికుమార్‌గౌడ్, కరిపె మల్లేశ్, సాద శ్రీనివాస్, లాలు, రాజేశ్వర్, మగ్గరి హన్మాండ్లు, సురేశ్, ఆయా గ్రామాలకు చెందిన రైతులు నాయకులు పాల్గొన్నారు. రెంజల్ మండల కేంద్రంలో పార్టీ నాయకులు, రైతులు ధర్నా నిర్వహించారు.

రైతు ధర్నాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

రుద్రూర్/జక్రాన్‌పల్లి, ఆగస్టు 22 : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాన్సువాడలో శుక్రవారం చేపట్టిన రైతు ధర్నాకు రుద్రూర్ బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లాయి. కార్యక్రమంలో గాండ్ల మధు, సాయికిరణ్, అంబం పోశెట్టి, గగన్, నీరడి నడిపి సాయిలు తదితరులు పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండలకేంద్రంలో చేపట్టిన రైతు నిరసన దీక్షకు జక్రాన్‌పల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. తరలిన వారిలో మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, మాజీ ఎంపీపీ కుంచాల విమలారాజు, మాజీ జడ్పీటీసీ తనూజాశ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఢీకొండ శ్రీనివాస్, మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు అక్బర్‌ఖాన్, నాయకులు ప్రదీప్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వాకిటి భోజన్న, అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

హామీని అమలుచేయాలి

నవీపేట, ఆగస్టు 22: రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ నిలబట్టుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.మోహన్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ కాని రైతులకు మద్దతుగా మండల కేంద్రంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. డిప్యూటీ తహసీల్దార్ తెలంగాణరావుకు వినతి పత్రాన్ని అందజేశారు.

భీమ్‌గల్‌లో..

ఎడపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

నవీపేటలో ..

మొక్కలు నాటిన అధికారులు , నాయకులు

రుద్రూర్/ ఇందల్వాయి/ మోర్తాడ్/ బాల్కొండ/ నందిపేట్/ నవీపేట, ఆగస్టు 22 : జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో అధికారులు, సిబ్బంది ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటారు. రుద్రూర్ మండలకేంద్రంలోని సమీకృత భవనంలో ఎంపీడీవో సురేశ్‌బాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఏపీవో మనోహర్, ఏపీఎం భాస్కర్, కార్యదర్శి గంగాధర్, స్వాతి పాల్గొన్నారు. ఇందల్వాయిలోని లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం నుంచి రామాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఎంపీడీవో అనంత్‌రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఏపీవో పోశెట్టి, టెక్నికల్ అసిస్టెంట్ మోతీరాం, పంచాయతీ కార్యదర్శి భరత్, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, కారోబార్ పోచయ్య పాల్గొన్నారు. మోపాల్ మండలంలోని బాడ్సి, సింగంపల్లి, కులాస్‌పూర్‌లో ఎంపీడీవో రాములు, ఎంపీవో కిరణ్‌కుమార్, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ సాగర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు సాయిబాబు, సరిత, మోహన్ పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో కార్యదర్శి శ్రీనివాస్, మాజీసర్పంచ్ సక్కారంఅశోక్ మొక్కను నాటారు. బాల్కొండ మండల కేంద్రంతోపాటు వన్నెల్(బి) గ్రామంలో ఎల్ఆర్ఎస్ 2020 దరఖాస్తులు పరిశీలించిన అనంతరం అధికారులు మొక్కలు నాటారు. డివిజనల్ పంచాయతీ అధికారి విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో గంగామోహన్, ఎంపీవో లింబాద్రి, ఏఈ ఇరిగేషన్ భారత్ తదిరులు పాల్గొన్నారు. నందిపేట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి జగన్నాథ చారి, ఎంపీడీవో శ్రీనివాస్ రావు మొక్క నాటారు. నవీపేట మండలంలోని నాళేశ్వర్‌లో బినోలా సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు జీపీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అధికారులు పాల్గొన్నారు.

అంకిత భావంతో విధులు నిర్వహించాలి

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు22: ఆర్టీసీ ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని డిపో మేనేజర్ రవి కుమార్ అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులతో ఆయన గురువారంసమావేశం నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సేవలు అందించిన ఉద్యోగులను అభినందించారు.

108లో ప్రసవం

భీమ్‌గల్, ఆగస్టు 22: ముచ్కూర్ గ్రామానికి చెందిన పొట్టోడి సోను అనే మహిళ 108లో మగబిడ్డకు జన్మనిచ్చింది. సోనుకు పురిటి నొప్పులు రావడంతో భీమ్‌గల్ ప్రభుత్వ ప్రభుత్వ దవాఖానకు 108లో తరలిస్తున్నారు. మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువకావడంతో ఈఎంటీ సుందర్, పైలట్ రాంకుమార్ మహిళకు సుఖప్రసవం చేశారు.

బదిలీలు..

కంఠేశ్వర్, ఆగస్టు 22 : నిజామాబాద్ నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగంలో బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న వారిని తమ సొంత విభాగానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కమిషనర్ మకరంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వారి స్థానంలో రెగ్యులర్ ఉద్యోగులను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులపై ఆరోపణలు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో రెవెన్యూ విభాగంలో పూర్తి ప్రక్షాళన చేపడుతున్నట్లు తెలిపారు.

ఎల్ఆర్ఎస్‌పై అవగాహన

రుద్రూర్, ఆగస్టు 22 : మండల సమీకృత భవనంలో డీఎల్పీవో మధుకర్ పంచాయతీ కార్యదర్శులకు ఎల్ఆర్ఎస్‌పై గురువారం అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సురేశ్‌బాబు సమక్షంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీవో సునీత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చనిపోయింది చిరుత కాదు..అడవి పిల్లి

మోర్తాడ్, ఆగస్టు22: కమ్మర్‌పల్లి శివారులోని గండిహనుమాన్ అటవీ ప్రాంతంలో చిరుత చనిపోయిందంటూ సామాజిక మాధ్యమాల్లో పుకార్లులేశాయి. ప్రజలు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ రేంజ్ అధికారి రవీందర్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. చనిపోయింది చిరుత కాదని అడవిపిల్లి (జంగబిల్లి) అని చెప్పారు.

ఆర్టీసీ బస్సు, కారు ఢీ

వినాయక్‌నగర్, ఆగస్టు 22 : నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ సిగ్నల్ వద్ద ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. బస్సు డోరు ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు బస్సులో నుంచి కిందికి దిగలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానికులు ఎమర్జెన్సీ డోర్‌లో నుంచి కిందికి దింపారు.

నరేందర్‌ను నేడు కస్టడీకి ఇచ్చే అవకాశం?

- ఐదు రోజుల కస్టడీ పిటిషన్ వేసి వారం పూర్తి

వినాయక్‌నగర్, ఆగస్టు 22 : మున్సిపల్ కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్ డి.నరేందర్ ఏసీబీ దాడుల్లో పట్టుబడి, రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే. పూర్తిస్థాయి సమాచారం రాబట్టేందుకు నరేందర్‌ను ఐదు రోజుల పాటు కస్టడికి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ నాంపల్లి కోర్టులో వారం రోజుల క్రితం పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు నుంచి అనుమతి లభించలేదని తెలిసింది. ఏసీబీ పోలీసులు నమోదు చేసిన కేసుపై నరేందర్ తరఫున న్యాయవాది గురువారం వాదనలు వినిపించినట్లు సమాచారం. ఏసీబీ కోర్టు విధించిన 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ ముగియడంతో నరేందర్‌ను ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తారా, లేదా అనేది నేడు తేలనున్నది.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆశన్నగారి జీవన్‌రెడ్డి

జక్రాన్‌పల్లి, ఆగస్టు 22 : మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి బంధువైన ఏలేటి పెద్ద జంగన్న భార్య గంగుబాయి వారం రోజుల క్రితం మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గురువారం పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట అల్లుళ్లు మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, మాజీ జడ్పీటీసీ తనూజాశ్రీనివాస్‌రెడ్డి, బసంత్‌రెడ్డి, కుంచాల రాజు, బాలకిషన్, మైదం రాజన్న, దేవరాజ్ ఉన్నారు.

'బాలిక మృతికి మున్సిపల్ కార్పొరేషన్‌దే బాధ్యత'

ఖిలీల్‌వాడి, ఆగస్టు 22 : నగరంలోని ఆనంద్‌నగర్ కాలనీలోని కాలువలో కొట్టుకుపోయిన అనన్య మృతికి మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత వహించాలని ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెందోట అనిల్, సందు ప్రవీణ్ అన్నారు. ఘటనా స్థలాన్ని వారు గురువారం పరిశీలించారు. బాలిక కుటుంబానికి మున్సిపల్ కార్పొరేషన్ రూ. 50 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ సేవల్లో లోపం వినియోగదారుల రక్షణ చట్టం 2019లోకి వస్తుందని, లేకపోతే బాధిత కుటుంబసభ్యుల తరఫున వినియోగదారుల కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. వారి వెంట సంక్షేమ సమితి సభ్యులు ఉన్నారు.

ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ మకరంద్

కంఠేశ్వర్, ఆగస్టు 22 : ఓటరు జాబితా తయారీకి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మకరంద్ అన్నారు. జాబితా సవరణకు సంబంధించి స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025లో భాగంగా బూత్‌లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే ప్రారంభించగా.. మున్సిపల్ కమిషనర్ మకరంద్ తన చాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశమయ్యారు. 18 ఏండ్లు నిండి నవారికి ఓటు హక్కు నమోదు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలు, మరణించిన వారి వివరాలను బూత్ లెవల్ అధికారులకు అందజేయాలని వివిధ రాజకీయ ప్రతినిధులను కోరారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ మకరంద్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం అధికారులతో సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. సమావేశంలో డిప్యూటీ సిటీ టౌన్ ప్లానర్ శ్యామ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో లక్కీడ్రా

- ముగ్గురు మహిళలకు బహుమతుల అందజేత

ఖిలీల్‌వాడి, ఆగస్టు 22 : జిల్లాకేంద్రంలోని బస్టాండ్‌లో ఆర్టీసీ ఆధ్వర్యంలో గురువారం లక్కీడ్రా నిర్వహించారు. నిజామాబాద్-వరంగల్ రూట్‌లో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు గిఫ్ట్‌స్కీం ప్రవేశపెట్టామని, ప్రతి 15 రోజులకోసారి డ్రా తీసి, ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులను అందజేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈనెల 1 నుంచి 15వ తేదీ వరకు ప్రయాణించిన వారిలో డ్రా తీయగా వరలక్ష్మి (జగిత్యాల), సరస్వతి (నవీపేట్), ఆర్.రాణి (రాయికల్)విజేతలుగా నిలిచారు. వారిని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ - నిజామాబాద్ సౌజన్యంతో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్గట్ల కేజీబీవీ తనిఖీ

ఏర్గట్ల, ఆగస్టు 22: మండల కేంద్రంలోని కేజీబీవీని డీఈవో దుర్గాప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంట, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలకు ప్రహరీ, రోడ్డు ఏర్పాటు చేయాలని పాఠశాల ఎస్‌వో సుంకరి సంధ్య డీఈవోకు కోరారు.

ఎల్ఆర్ఎస్ సర్వే పూర్తి చేయాలి

నవీపేట, ఆగస్టు 22: ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) సర్వేను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని జన్నేపల్లిలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన భూములను డీపీవో శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో నాగనాథ్, ఎంపీవో రామకృష్ణ, ఇరిగేషన్ ఏఈ శ్రీధర్, గ్రామ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయళ్లు అరెస్ట్

బోధన్ రూరల్, ఆగస్టు20: సాలూర మండలంలోని హున్సా శివారులో గురువారం పేకాడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రూ.1600 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

డివైడర్‌కు ఢీ కొట్టిన బైక్.. తండ్రి మృతి.. కుమారుడికి గాయాలు

నవీపేట, ఆగస్టు 22: గృహ ప్రవేశానికి వెళ్లి తిరిగి వస్తుండగా బైక్ అదుపు తప్పి డివైడర్‌కు ఢీకొట్టిన ఘటనలో తండ్రి మృతిచెందగా, కుమారుడికి గాయాలైన ఘటన హన్మాన్‌ఫారం వద్ద గురువారం చోటుచేసుకుంది. ఎస్సై వియయ్‌కుమార్ కథనం ప్రకారం.. నిర్మల్ జిల్లా బాసర మండలం కిర్గుల్ (కే)కు చెందిన తండ్రీ కుమారులు సగ్గ సాయన్న(74) సుభాష్ మాక్లూర్ మండలం గుంజిలి గ్రామంలో బంధువుల గృహ ప్రవేశానికి బైక్‌పై బయల్దేరారు. గృహ ప్రవేశం పూర్తి అయిన తర్వాత సగ్గ సుభాష్, తండ్రి సాయన్నను బైక్‌పై కూర్చోబెట్టుకొని స్వగ్రామానికి వెళ్తున్నారు. నవీపేట మండలం హన్మాన్‌ఫారం వద్ద బైకు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడి సాయన్న(74) అక్కడిక్కడే మృతి చెందాడు. ఆయన కుమారుడు సుభాష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సుభాష్‌ను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. మృతుడి మనువడు సగ్గ సాయికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతు ఐక్యకార్యాచరణ కమిటీ ఆందోళనకు బీజేపీ మద్దతు

వినాయక్‌నగర్, ఆగస్టు 22 : రైతులందరికీ ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని ఈ నెల 24న చేపట్టనున్న ఐక్య కార్యాచరణ కమిటీ ఆందోళనకు బీజేఈప పూర్తి మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేయకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు అందుబాటులో ఉంటూ ఆదర్శవంతంగా నిలవాలి


ఏఎంసీ కార్యాలయంలోని చాంబర్‌లో బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్‌పర్సన్ అంకు సంధ్య దామోదర్

బోధన్, ఆగస్టు 22: బోధన్ వ్యవసాయా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, డైరెక్టర్లు రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందించి ఆదర్శవంతంగా నిలవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డీఎం గజానంద్ చైర్‌పర్సన్ అంకు సంధ్యదాము చేత ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏఎంసీ వైస్ చైర్మన్‌గా చీల శంకర్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. డైరెక్టర్లు కర్నె గంగారాం, కండెపు వెంకటేశ్వర్ రావు, నడిపోల్ల వసంత్ రెడ్డి, రమావత్, రవిదాస్, సంగపు భూమయ్య, బొబ్బిలి శ్రీనివాస్, చేపూరి గంగా కిశోర్, నీరడి సాయన్న, బొర్రోల్ల శ్రీనివాస్, సలీం బేగ్, ఆవుల బాలకృష్ణారెడ్డి, చీకోటి అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ కరుటూరి సూర్యనారాయణ, బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యేను నూతన పాలకవర్గం తరఫున గజమాలతో సత్కరించారు. బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, ఏసీపీ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏడీఏ సంతోష్, తెలంగాణ ఉర్దూ కమిటీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, బోధన్ ఏఎంసీ మాజీ చైర్మన్ పాషా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఉర్సు ఉత్సవ కమిటీ సన్మానం

శక్కర్‌నగర్, ఆగస్టు 22: బోధన్ పట్టణం రెంజల్‌బేస్‌లోని జలాల్ బుకారీ దర్గాను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సందర్శించారు. ఉర్సు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు.

ఐకేపీ అదనపు గది ప్రారంభం

ఎడపల్లి, ఆగస్టు 22: స్థానిక నయాబాద్‌లో ఐకేపీ బవన్ పక్కన నిర్మించిన ఐకేపీ కార్యాలయం అదనపు గదిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మానాల మోహన్ రెడ్డి, తాహేర్ బిన్ అందాస్, పులి శ్రీనివాస్, రజితాయాదవ్ తదితరులు పాల్గొన్నారు

సంక్షిప్తంగా..

- **హెల్మెట్ ధరించాలి** - నందిపేట్, ఆగస్టు 22: మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు గురువారం ఎస్సై హరిబాబు అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు.
- **కాలనీలో సమస్యలు పరిష్కరించాలి**- ఆర్మూర్‌టౌన్, ఆగస్టు22: పట్టణంలోని శ్రీ విద్యానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రాజుకు గురువారం కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు.
- **బాధ్యతల స్వీకరణ**- బాల్కొండ(ముప్కాల్), ఆగస్టు 22: ముప్కాల్ ఎస్సైగా రజినీకాంత్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో నిర్మల్ జిల్లాలోని కుంటాల మండలంలో పని చేశారు. ఇటీవలే ఇక్కడి ఎస్సై భాస్కరాచారి కుంటాలకు బదిలీపై వెళ్లారు.
- **పంట రుణాలు అందజేత**- ఏర్గట్ల, ఆగస్టు 22: మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో 46 మంది రైతులకు 2024-25 వానకాలం పంట రుణాలను గురువారం సొసైటీ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య అందజేశారు. కార్యక్రమంలో సీఈవో జే శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.
- **ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం** - బోధన్ రూరల్, జూలై 22: బోధన్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గురువారం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలను జరుపుకొన్నారు. జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు సాలే లింగం, వీడీసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మద్ది సుదర్శన్, మందనాగరాజు తదితరులు పాల్గొన్నారు.
- **ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి** - ధర్పల్లి, ఆగస్టు 22 : ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను తప్పకుండా ధరించాలని ఏఎస్సై రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలకేంద్రంలోని గాంధీచౌక్ వద్ద ద్విచక్ర వాహనదారులకు సిబ్బందితో కలిసి గురువారం అవగాహన కల్పించారు. వాహనదారుల క్షేమం కోసమే ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసిందని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.
- **రాజాబహదూర్ వెంకట రామారెడ్డి జయంతి** - చందూర్, ఆగస్టు 22 : మండలకేంద్రంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంత వైద్య వైతాళికుడు, సంఘ సంస్కర్త రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.
- **సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి** - ధర్పల్లి, ఆగస్టు 22 : కలకత్తాలో ట్రైనీ వైద్యులు హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు అనిల్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు.
- **ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు**- ఏర్గట్ల, ఆగస్టు 22: మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.50 లక్షలు మంజూరైనట్లు మాజీ జడ్పీటీసీ సభ్యుడు గుల్లె రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు తుపాకుల శ్రీనివాస్‌గౌడ్, మునీరుద్దీన్ గురువారం తెలిపారు.

PUBLIC NOTICE

General public and all concerned are hereby informed that my clients, **Sri. M.A. FAIZ UR RAHMAN KHAN,** entered into an agreement of sale to purchase house property bearing No